ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ సంపుటి : 18 సంచిక : 294 శుక్రవారం, జూన్ 20, 2025 పేజీలు:4 వెల: 1 రూ/

Published from Hyderabad, Medak Nalgonda, Karimnagar, Warangal, Khammam

## రాజకీయ ఆయుధంగా మారిన

# బనకచర్ల ప్రాజెక్టు

### - ఎత్తుకుపై ఎత్తులు వేస్తున్న నేతలు




**హైదరాబాద్** బనకచర్ల ప్రాజెక్టు అనగానే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాస్పద ప్రాజెక్టుగా చర్చల్లో నలుగుతోంది. అయితే ఇది రెండు తెలుగు రాష్ట్రాల్లో తమ రాజకీయ ప్రత్యర్థులను దెబ్బకొట్టే రాజకీయాస్త్రంగా మారింది. రెండు తెలుగు రాష్ట్రాలు ఈ ప్రాజెక్టు విషయంలో తమ వైఖరిపై కుండబద్దలు కొట్టినట్లు వ్యవహరిస్తున్నాయో, ప్రత్యర్థులను దెబ్బకొట్టేందుకు కూడా అదే పట్టుదలతో వ్యవహారం నడుపుతున్నాయి. ఈ ప్రాజెక్టు అటు ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు వర్సెస్ జగన్మోహన్ రెడ్డి మధ్య, ఇటు తెలంగాణలో రేవంత్ రెడ్డి వర్సెస్ కేసీఆర్ మధ్య పొలిటికల్ వార్‌గా మారింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అంతర్గతంగా రాజకీయ దుమారం రేపుతోన్న బనకచర్ల ప్రాజెక్టును రాజకీయంగా ఎలా ఉపయోగపడుతుందా అన్న కోణంలోనే నేతలు ఆలోచన ఉన్నట్టు స్పష్టమవుతోంది. బనకచర్ల ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రేవంత్ రెడ్డి, ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రయోజనాలకు తీరని నష్టంగా అభివర్ణిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం బీఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ అధినేత కేసీఆర్ అని పదే పదే చెబుతున్నారు. తెలంగాణ ప్రజలకు కేసీఆర్ చేసిన ద్రోహంగా చిత్రీకరించి, ప్రజల్లో కేసీఆర్‌ను దెబ్బకొట్టే ప్రయత్నం చేస్తున్నారు. కేవలం ఆరోపణలే కాకుండా, కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు నాటి ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డితో గోదావరి జలాలపై రహస్య ఒప్పందాలు చేసుకున్నారని ఆరోపిస్తున్నారు. 2017, 2019లో జరిగిన సమావేశాలను ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రస్తావిస్తున్నారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించడానికి అంగీకరించారన్నది రేవంత్ రెడ్డి ప్రధాన ఆరోపణ. ఇది తెలంగాణ ప్రయోజనాలను కాలరాయడమే కాకుండా, తెలంగాణను వెన్నుపోటు పొడవడమే అని కేసీఆర్‌పై ధ్వజమెత్తుతున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా తెలంగాణ ద్రోహిగా కేసీఆర్‌ను

2లో..

## ప్రభుత్వ అధికారులపై

# హైకోర్టు సీరియస్

### - ఆదేశాలు పాటించకుంటే జైలుకే అని స్పష్టం



**హైదరాబాద్** తెలంగాణ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇద్దరు ప్రభుత్వ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలు పాటించకపోతే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించింది. మూసీ సుందరీకరణలో ప్రభుత్వం సేకరించిన భూమికి బదులుగా మరో ప్లాటును ఇస్తామని హామీ ఇచ్చి దాన్ని ఉల్లంఘించిన అధికారులపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మూడు నెలల్లో కోర్టు ఆదేశాలను అమలు చేయకపోతే రెండు వారాలు జైలుకెళ్లాల్సి వస్తుందంటూ హైకోర్టు ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, మరో అధికారిణి ప్రసూనాంబలను హెచ్చరించింది. జైలు శిక్షతో పాటుగా జరిమానా కూడా చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది.మూసీ సుందరీకరణలో భాగంగా సేకరించిన భూమికి ప్రత్యామ్నాయంగా 2016లో కేటాయించిన 666.67 చదరపు గజాల ప్లాటును యజమానికి రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని అధికారులు

2లో..

## మెట్రో ఫేజ్-2కు

# అనుమతులు ఇప్పించండి

- కేంద్రానికి సీఎం విజ్ఞప్తి - కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో రేవంత్ రెడ్డి భేటీ
- 76.4 కి.మీ. మేర మెట్రో ఫేజ్-2 ప్రతిపాదన
- రూ.24,269 కోట్ల ప్రాజెక్టు, కేంద్రంతో కలిసి చేపట్టేందుకు రాష్ట్రం సిద్ధం
- సవరించిన డీపీఆర్ సమర్పించామని కేంద్ర మంత్రికి వివరణ



**న్యూఢిల్లీ / హైదరాబాద్** హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణాను మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ అయ్యారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా సీఎం కేంద్ర మంత్రిని కోరారు. వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగర అవసరాలకు అనుగుణంగా 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రెండో దశ నిర్మాణం చేపట్టాల్సిన ఆవశ్యకతను సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి కూలంకషంగా వివరించారు. సుమారు రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో కూడిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడిగా చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే నగరంలో ప్రయాణం

2లో..



## దత్తత గ్రామాన్ని

# కేసీఆర్ ఆగం చేశారు

- వాసాలమర్రిలో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి
- మొదటి లబ్ధిదారు ఆగవ్వకు ఇంటి పట్టా, లక్ష రూపాయల చెక్కు అందజేత
- -పర్యటనలో మంత్రితో పాటు స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు
- యాదాద్రి భువనగిరి జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వ పథకం అమలు

**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం గురువారం యాదాద్రి భువనగిరి జిల్లాలో లాంఛనంగా ప్రారంభమైంది. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత తీసుకున్న వాసాలమర్రి గ్రామంలో ఈ పథకానికి శ్రీకారం చుట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది. గురువారం ఉదయం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వాసాలమర్రి గ్రామానికి చేరుకున్నారు. ఆయన వెంట భువనగిరి

2లో..




వార్త 2లో

ఇరాన్ పై సైనిక చర్యకు అమెరికా సిద్ధం.?



వార్త 2లో

బ్రిటన్‌లో భారతీయ సంస్థల హవా



వార్త 2లో

అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన



# దేశంలో ఇంగ్లిష్ మాట్లాడేవారు సిగ్గు పడే రోజు వస్తుంది

### - హెూంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ** కేంద్ర హెూం మంత్రి అమిత్ షా గురువారం నాడు మాట్లాడుతూ, భారతీయ భాషలు దేశ ఆత్మకు, సాంస్కృతిక గుర్తింపుకు చిహ్నాలని, మన భాషా వారసత్వాన్ని తిరిగి స్వీకరించి ప్రపంచం ముందు గర్వంగా నిలబడే సమయం ఆసన్నమైందని అన్నారు. మాజీ ఐఏఎస్ అధికారి అశుతోష్ అగ్నిహెూత్రి రాసిన 'మై బూంద్ స్వయం, ఖుద్ సాగర్ హూ' పుస్తకాన్ని విడుదల చేసిన సందర్భంగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, భారతదేశంలో త్వరలో ఇంగ్లీష్ మాట్లాడేవారు సిగ్గుపడే రోజువస్తుందని అన్నారు. ఆయన మాట్లాడుతూ, "మార్పు సాధ్యం కాదని భావించేవారు, మార్పును నిశ్చయంగా తీసుకురాగలరని మర్చిపోతున్నారు. మన భాషలు మన సంస్కృతికి రత్నాలు, వాటి లేకుండా మనం భారతీయులుగా ఉండలేము." అని అన్నారు. భారతదేశం, దాని చరిత్ర, సంస్కృతి, మతాన్ని అర్థం చేసుకోవడానికి విదేశీ భాషలు ఎప్పటికీ సరిపోవని షా అన్నారు. ఆయన మాట్లాడుతూ, "అసంపూర్ణమైన విదేశీ భాషలతో భారతదేశాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేము. ఇది సులభమైన పోరాటం కాదని నాకు తెలుసు, కాని భారతీయ సమాజం ఈ పోరాటంలో కచ్చితంగా విజయం సాధిస్తుందని నేను పూర్తిగా నమ్ముతున్నాను. ఆత్మగౌరవంతో మన భాషల్లో దేశాన్ని నడిపిస్తాము. ప్రపంచానికి నాయకత్వం వహిస్తాము." అని అన్నారు. అమిత్ షా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమర్పించిన 'పంచ ప్రాణ్' (ఐదు ప్రతిజ్ఞలు) గురించి ప్రస్తావిస్తూ, ఇవి నేడు 130 కోట్ల మంది భారతీయుల సంకల్పంగా మారాయని అన్నారు. ఆయన మాట్లాడుతూ, "అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యం, బానిసత్వ మనస్తత్వం నుంచి విముక్తి, మన గర్వించదగిన గతానికి గర్వం, ఐక్యత, సమగ్రతకు అంకితం, పౌరులలో కర్తవ్య భావం -

2లో..

# పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

- ముందు జాగ్రత్తలో భాగంగానే కోవిడ్ వర్డ్
- వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలి.
- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు
- కోవిడ్ వార్డు ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మెదక్ జూన్ 19 (ప్రజా స్వరం)** పటిష్టమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు సమాజాన్ని రక్షించడంలో ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. గురువారం మెదక్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో కోవిడ్ వార్డును ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆసుపత్రి సూపరిండెంట్ డా. ఎ. సునీత దేవి, ప్రొఫెసర్ డా. లోకేష్ ఇతర వైద్యాధికారులు వైద్య సిబ్బందితో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని తెలిపారు.12 ఐసోలేటెడ్ పడకలతో కూడిన ఈ వార్డు, ప్రారంభించడం జరిగిందని, ఈ ప్రాంతంలో కోవిడ్ సంబంధిత కేసుల పునరుద్ధరణను ఎదుర్కోవడానికి ఒక ముందు జాగ్రత్త చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. తద్వారా ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, ప్రజారోగ్య అత్యవసర పరిస్థితుల కోసం నిర్ధారించడానికి వైద్య ఆరోగ్యశాఖ పనిచేస్తుందన్నారు పేర్కొన్నారు. అంకితభావంతో ప్రజారోగ్య పరిరక్షణకు విస్తృత సేవలు అందిస్తున్న వైద్యులు, నర్సులు, ఆసుపత్రి సిబ్బంది అంకిత భావాన్ని ప్రశంసించారు. ప్రజారోగ్యంపై అప్రమత్తత, సకాలంలో చర్యలు మరియు పటిష్టమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు సమాజాన్ని రక్షించడంలో చాలా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. నూతనంగా ప్రారంభించబడిన ఈ వార్డు ఇప్పుడు పూర్తిగా పనిచేస్తోంది, రోగులు వైద్య సిబ్బంది భద్రత, శ్రేయస్సును నిర్ధారించడానికి వైద్య సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## మొదటి పేజీ తరువాయి

## రాజకీయ ఆయుధంగా మారిన బనకచర్ల ప్రాజెక్టు

చిత్రీకరించి రాజకీయంగా దెబ్బకొట్టే వ్యూహంతో రేవంత్ ముందుకు సాగుతున్నారు. బనకచర్ల ప్రాజెక్టును తాము వ్యతిరేకిస్తున్నట్లు బీఆర్ఎస్ చెబుతున్నప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వమే గోదావరి జలాలు తరలింపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. గతంలో ఓ మాట, ఇప్పుడు ఓ మాట మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ ద్వంద్వ వైఖరికి ఇది నిదర్శనమని రేవంత్ రెడ్డి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అంతే కాకుండా, ఈ ప్రాజెక్టును అడ్డుకోవడానికి తాము అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాజెక్టు అనుమతులు రాకుండా చూస్తామని ప్రకటించారు. టెక్నికల్గా, పొలిటికల్గా, లీగల్గా అడ్డుకుంటామని చెబుతున్నారు. తద్వారా తెలంగాణ పరిరక్షకుడిని తానేనని రేవంత్ రెడ్డి చెప్పకనే చెబుతున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా తాను తెలంగాణ పరిరక్షకుడిగా, కేసీఆర్ను తెలంగాణ ద్రోహిగా చిత్రీకరించడమన్నది రేవంత్ రెడ్డి వ్యూహంలో భాగమని చెప్పవచ్చు.ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్న చందాన రేవంత్ రెడ్డి రాష్ట్రంలో తమ ప్రత్యర్థి అయిన బీఆర్ఎస్ను దెబ్బకొట్టే ప్రయత్నం చేస్తూనే, అటు జాతీయ స్థాయిలో బీజేపీని కూడా ఈ ప్రాజెక్టు విషయంలో దోషిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు అడ్డుకునే విషయంలో అఖిలపక్ష సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని ఆహ్వానిస్తే హాజరు కాలేదని రేవంత్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ పట్ల చిత్తశుద్ధి లేదని ఆక్షేపించారు. ఈ సమావేశం జరుగుతున్నప్పుడే కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి, జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ను రహస్యంగా కలవడం వెనుక మతలబేంటని ప్రశ్నలు సంధిస్తున్నారు. తెలంగాణ ప్రయోజనాలకు కిషన్ రెడ్డి ఆటంకంగా మారారన్న విమర్శలు చేశారు. మోదీ-చంద్రబాబు బంధం కోసమే కేంద్రమంత్రి కిషన్రెడ్డి తెలంగాణ ప్రయోజనాలను పక్కనపెట్టి ఆంధ్రాకు వత్తాసు పలుకుతున్నట్లు రేవంత్ విమర్శలు చేశారు. తద్వారా బీజేపీ కూడా తెలంగాణ వ్యతిరేక పార్టీగా చూపించే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేయడం గమనార్హం.తెలంగాణలో బనకచర్ల ప్రాజెక్టు రాజకీయ మంటలు రేపుతుంటే, ఆంధ్రప్రదేశ్లో కూడా ఈ ప్రాజెక్టు రాజకీయాస్త్రంగా మారింది. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ సస్యశ్యామలంగా మారుతుందని చెబుతోన్న చంద్రబాబు, తానే రాయలసీమ పరిరక్షకుడిగా చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. గత వై.ఎస్. జగన్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు విషయంలో నిర్లక్ష్యం వహించిందని చంద్రబాబు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు అనుమతులు పొందే విషయంలో జగన్ ఉద్దేశ్యపూర్వకంగా వ్యవహరించారన్నది ప్రధాన ఆరోపణ. జగన్ ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రయోజనాలను విస్మరించారని చెబుతున్నారు. జగన్ తన సొంత జిల్లా కడపకే ఏం చేయలేనిది, రాయలసీమ ప్రాంతానికి ఏం చేస్తారన్నది చంద్రబాబు ప్రశ్న. తద్వారా జగన్ రాయలసీమకు ద్రోహిగా జగన్ను ఎత్తిచూపే ప్రయత్నాలు ఈ ప్రాజెక్టు ద్వారా ప్రారంభించారు. తమ ప్రభుత్వం రాగానే రాయలసీమ ప్రయోజనాలను పరిరక్షించేందుకు బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం విషయంలో దూకుడుగా తాము ముందుకు వెళుతున్నామనే సంకేతాలు ఇచ్చేందుకు చంద్రబాబు యత్నిస్తున్నారు.తాము అధికారం చేపట్టగానే తెలంగాణ ప్రయోజనాలను రక్షించేందుకు బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, రాయలసీమ ప్రాంత ప్రయోజనాలను కాపాడేందుకే బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరతామని ఏపీ సీఎం చంద్రబాబు చెప్పుకుని రాజకీయంగా ప్రజల మన్ననలు పొందే అవకాశం లభించింది.అధికారంలో ఉన్నప్పుడు బనకచర్ల ప్రాజెక్టుకు పచ్చ జెండా ఊపి కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాలను కాలరాసే పద్ధతిలో వ్యవహరించారని, తెలంగాణ వ్యతిరేకిగా అభివర్ణించే అవకాశం ఈ ప్రాజెక్టు కల్పించింది. కేసీఆర్తో ఉన్న స్నేహ బంధం వల్లే జగన్ రాయలసీమ ప్రయోజనాలను మరిచిపోయి, ఈ ప్రాజెక్టు కట్టే విషయంలో అలసత్వం ప్రదర్శించారని, రాయలసీమ ద్రోహిగా జగన్ను చిత్రీకరించే అవకాశం చంద్రబాబుకు ఈ ప్రాజెక్టు కల్పించింది.రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తమ రాష్ట్రాల్లో సెంటిమెంట్ రేపే ఉత్ప్రేరకంగా బనకచర్ల ప్రాజెక్టు మారింది. ప్రాంతీయ సెంటిమెంట్ ద్వారా లబ్ధి పొందే అవకాశం ఇరు రాష్ట్రాల సీఎంలకు కలగడానికి కారణం బనకచర్ల ప్రాజెక్టే.బనకచర్ల ప్రాజెక్టుపై నిరంతరం చర్చ పెట్టడం ద్వారా అధికార పార్టీలు, ప్రతిపక్ష పార్టీలపై ప్రజలు విశ్వాసం కోల్పోయేలా చేసే అవకాశం కల్పించింది ప్రాజెక్టు. ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయని ప్రజలను తమ వైపు తిప్పుకునే అవకాశం ఈ ప్రాజెక్టు రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలకు అవకాశం కల్పించిందనడంలో సందేహం లేదు.బనకచర్ల ప్రాజెక్టును రెండు రాష్ట్రాల సీఎంలు ప్రధాన రాజకీయ అంశంగా మార్చడం ద్వారా రాజకీయ అజెండాను వారే డిసైడ్ చేస్తున్నారు. ఈ ఉచ్చులో ప్రతిపక్షాలు పడిపోవడం వల్ల పాలనా వైఫల్యాలు, హామీల అమలు వంటివి చర్చకు రాకుండా చూసే వ్యూహాన్ని అమలు చేసే అవకాశం కల్పించింది బనకచర్ల ప్రాజెక్టు. ఓ రకంగా చెప్పాలంటే రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతిపక్ష పార్టీలను ఆత్మరక్షణలోకి పడవేసేలా చేసింది బనకచర్ల.

## ప్రభుత్వ అధికారులపై హైకోర్టు సీరియస్

హామీ ఇచ్చారు. కానీ మాట నిలబెట్టుకోలేదు. పైగా కోర్టు ప్రశ్నించిన ప్రతి సారి.. కోర్టు ధిక్కరణను తప్పించుకోవడం కోసం సదరు అధికారులు ప్లాటు అప్పగించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని చెప్తూ వస్తున్నారు తప్ప భూమిని కోల్పోయిన వ్యక్తికి న్యాయం చేయాలన్న ఉద్దేశం వారికి ఏమాత్రం లేదని ఈ సందర్భంగా తెలంగాణ కోర్టు అభిప్రాయపడింది. ఇకపై ఇలా కుదరదని కోర్టు స్పష్టం చేసింది. మూడు నెలల్లోపు ప్లాట్ రిజిస్ట్రేషన్ పూర్తి కాకపోతే దీనికి సంబంధించిన అధికారులు జైలుకెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించింది.హైదరాబాద్, ఉప్పల్ భగాయత్లో మూసీ సుందరీకరణ కోసం భూమి సేకరించిన సమయంలో నిర్వాసితుడైన ఎస్.రాంరెడ్డి అనే వ్యక్తికి మరో ప్లాటు కేటాయించింది ప్రభుత్వం. దానిని రిజిస్టర్ చేయించి ఇవ్వాలంటూ హైకోర్టు 2023 ఫిబ్రవరిలో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అయితే అధికారులు వాటిని అమలు చేయకపోవడంతో రాం రెడ్డి కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఇరు వైపుల వాదనలు విన్న కోర్టు మూడు నెలల్లో ప్లాటును రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వకపోతే సంబంధిత అధికారులు అర్వింద్కుమార్, ప్రసూనాంబలు రెండు వారాల పాటు జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పు వెలువరించింది. దీంతో పాటుగా రూ.వెయ్యి జరిమానా చెల్లించాలని, లేదంటే మరో వారం రోజుల జైలుశిక్ష అనుభవించాల్సి వస్తుందని పేర్కొన్నారు. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కోర్టు ఇలాంటి తీర్పు వెలువరించడం సంచలనంగా మారింది.

## దత్తత గ్రామాన్ని కేసీఆర్ ఆగం చేశారు

పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యుడు బీర్ల ఐలయ్య, ఆలేరు శాసనసభ్యుడు అనిల్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన మంత్రి, స్థానికులతో ముచ్చటించారు. అనంతరం, ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని మంత్రి పొంగులేటి అధికారికంగా ప్రారంభించారు. మొదటి లబ్ధిదారుగా ఎంపికైన ఆగవ్వ అనే మహిళకు ఇంటి స్థలం పట్టాతో పాటు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా ఈ పథకాన్ని అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇక్కడ ప్రజలకు నాడు ఇచ్చిన హామీ ఏదీ కేసీఆర్ నెరవేర్చలేదని రాష్ట్రానికి ఈ గ్రామాన్ని రోల్ మోడల్ చేస్తాను అన్నారు, కానీ ఈ చిన్న గ్రామాన్ని ఎలాంటి పరిస్థితి తీసుకొచ్చారో చూస్తున్నాం. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామంటూ చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ఆ ప్రభుత్వం చేసిన అప్పులు 6 కోట్లకి పైగా వడ్డీ ఇప్పుడు కడుతున్నాం, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ నెరవేస్తున్నామని పొంగులేటి అన్నారు. వాసాలమర్రి గ్రామంలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానికులలో హర్షాతిరేకాలు నింపింది. ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన పేదలకు గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు.

## మెట్రో ఫేజ్-2కు అనుమతులు ఇప్పించండి

వేగవంతం కావడమే కాకుండా, రోడ్లపై ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని, తద్వారా సుస్థిరమైన అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు. పట్టణాభివృద్ధి శాఖ చేసిన సూచనల మేరకు మెట్రో రెండో దశ ప్రాజెక్టుకు సంబంధించి అవసరమైన మార్పులు చేర్పులతో కూడిన సవివరమైన ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను ఇప్పటికే సమర్పించిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరానికి మెట్రో రెండో దశ ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుని, ఈ ప్రాజెక్టుకు అవసరమైన ఇతర శాఖల నుంచి కూడా అనుమతులు త్వరితగతిన ఇప్పించాలని ఆయన కేంద్ర మంత్రికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో మెట్రో విస్తరణ ఆవశ్యకత, ప్రయోజనాలపై సమగ్ర చర్చ జరిగినట్లు సమాచారం.

## దేశంలో ఇంగ్లిష్ మాట్లాడేవారు సిగ్గు పడే రోజు వస్తుంది

ఈ ఐదు ప్రతిజ్ఞలతో, మనం 2047 నాటికి ప్రపంచ శిఖరాగ్రాన ఉంటాము. ఇందులో మన భాషలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి." అని అన్నారు.పుస్తక రచయిత అశుతోష్ అగ్నిహొత్రి అనుభవాల గురించి మాట్లాడుతూ, పరిపాలనా అధికారుల శిక్షణ వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని హొం మంత్రి అన్నారు. ఆయన మాట్లాడుతూ, "నేటికీ మన పరిపాలనా శిక్షణలో సానుభూతికి స్థానం లేదు, బహుశా ఇది బ్రిటిష్ కాలం నాటి ఆలోచనల ప్రభావం కావచ్చు. ఏ అధికారి అయినా సానుభూతి లేకుండా పరిపాలిస్తే, అతను పరిపాలన అసలు ఉద్దేశ్యాన్ని ఎప్పటికీ సాధించలేడు." అని అన్నారు.అమిత్ షా సాహిత్యం పాత్రను కూడా నొక్కిచెప్పారు. "దేశం అంధకారంలో మునిగిపోయినప్పుడు కూడా, సాహిత్యం మన మతం, స్వాతంత్ర్యం, సంస్కృతి జ్యోతిని వెలిగించింది. ప్రభుత్వాలు మారాయి, కాని ఎప్పుడైతే ఎవరైనా మన సంస్కృతి, సాహిత్యాన్ని టచ్ చేయాడానికి ప్రయత్నించారో, సమాజం దానిని వ్యతిరేకించింది. సాహిత్యం సమాజ ఆత్మ." అని అన్నారు.

## నూతన పాస్టర్స్ అసోసియేషన్ ఎన్నిక



**మెదక్ జూన్ 19 (ప్రజా స్వరం)** హవేలీ ఘనపూర్ మండలం జక్కన్నపేట గ్రామంలో ప్రైవేట్ పాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ గురువారం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ప్రెసిడెంట్ పి. దేవ వరం గా, వైస్ ప్రెసిడెంట్ ఆర్. ఏ సామ్యూల్, జనరల్ సెక్రెటరీ కే. మాలకి, జాయింట్ సెక్రెటరీ సి హెచ్. శ్రీనివాస్ జోసెఫ్, ట్రజరర్ వి. దేవదాసు ఎన్నిక కావడం జరిగింది.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- రాహుల్ గాంధీ మంచి విజన్ ఉన్న నాయకుడు
- నిన్నటి త్యాగాలకు వారసుడు రేపటి తరానికి మార్గదర్శకులు
- దేశ ప్రజల తరపున ప్రశ్నించే ఏకైక గొంతుక



**ఎమ్మిగనూరు** ఎమ్మిగనూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం కాసిం వలి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ గారి 55వ పుట్టినరోజు సందర్భంగా స్థానిక ఉర్దూ పాఠశాలలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతు రాహుల్ గాంధీ గారు మంచి విజన్ ఉన్న నాయకుడు,యువతకు ఆదర్శం,నిరంతరం దేశప్రజాసామ్యాలపై పోరాడుతూనే ఉంటాడు,కాంగ్రెస్ పార్టీ కి ఆశకిరణం,ధృవ తార అని,రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రి నీ చేసెంతవరకు వై యస్ షర్మిల రెడ్డి నేతృత్వం లో అహర్నిశలు పనిచేస్తామన్నారు.

ఈ దేశంలో అన్ని సామాజిక వర్గాలకు సామాజిక న్యాయం జరగాలని పోరాడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు దేశంలో పేదరికం రోజుకు రోజుకు పెరిగిపోతుందని ఆ పేదరిక నిర్మూలన జరగాలంటే దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అని అన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఇలాంటి వృద్ధాశ్రమాలు నడుపుతున్నటువంటి ఎంతోమంది మానవత్వంతో ట్రస్టులు నడుపుతుంటే వాటికి నిధులు రాకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని ఉదాహరణకు ఆర్డిటి ద్వారా ఎంతోమంది నిరుపేదలకు ఇల్లు లేని వారికి ఇల్లు కట్టిస్తున్నారు వైద్యం అందలేని వారికి వైద్యం అందిస్తున్నారు నిరుపేదలు చదువు లేని వారికి చదువు అందిస్తున్నారు మరి అలాంటి ఆర్డిటి సంస్థలనే నిధులు రాకుండా అడ్డుకుంటున్నారంటే ఇది చాలా బాధాకరమైన విషయం వెంటనే ప్రతి పేదవానికి ఆదుకునేటువంటి ఆర్ డి టి సంస్థకు నిధులు వచ్చే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమములో ఔజఎ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆసిఫ్ ,నరసప్ప ,షబ్బీర్, లోకేష్, అజయ్ భాస్కర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోపణలు నిరూపించండి

- రాజకీయాలనుంచి తప్పుకుంటా

**సికింద్రాబాద్** కాళేశ్వరం కమిషన్ విషయంలో తనపై బురద చల్లడం సరికాదని,తనపై వచ్చిన ఆరోపణలు నిజమని నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటానని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.కాళేశ్వరం లో అవినీతి జరిగిందనే అంశంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, అప్పటి మంత్రివర్గ ఉప సంఘం లో తనతో పాటు మరో ముగ్గురు మంత్రులు కూడా ఉన్నారని వారికి అన్ని వాస్తవాలు తెలుసని అన్నారు. బనకచర్ల పై ఆనాడే తాను మాట్లాడానని ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీ లో కొట్లదిందే తానని తెలిపారు.కాలేశ్వరం కమిషన్ విచారణ త్వరగా పూర్తి చేస్తారన్న నమ్మకం తమకు లేదని,రిపోర్ట్ ఇస్తారనేది కూడా లేదన్నారు.వెంటనే సిబిఐ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. దమ్మొంటే విచారణ ముగిసిన అనంతరం వచ్చే రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో భాజాపా కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకం కాదని, అవినీతి జరిగితే కూడా ఉపేక్షించేది లేదని అన్నారు. కాలేశ్వరం కేసీఆర్ నిర్మించింది కాదని జల యజ్ఞంలో భాగంగా ప్రాణహిత చేవెళ్లను రీడిజైన్ చేశారని అందులో 3 బ్యారేజీలు మాత్రమే కొత్తగా నిర్మించాలని వెల్లడించారు. ఈనెల 22 న 11 సంవత్సరాల భాజాప పాలనపై ఛాయాచిత్ర ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ హాజరుకానున్నట్లు తెలిపారు.

## ఇరాన్ పై సైనిక చర్యకు అమెరికా సిద్ధం.?

- తీవ్ర హెచ్చరిక చేసిన రష్యా

**ఇరాన్** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య రాజుకున్న తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో, ఈ వివాదంలో అమెరికా సైనిక జోక్యానికి పాల్పడితే తీవ్ర పరిణామాలు తప్పవని రష్యా గురువారం నాడు ఘాటుగా హెచ్చరించింది. ఇది అత్యంత ప్రమాదకరమైన చర్య అవుతుందని, ఊహించని ప్రతికూల పర్యవసానాలకు దారితీస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు రష్యా విదేశాంగ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా కీలక వ్యాఖ్యలు చేశారు.మాస్కోలో విలేకరుల సమావేశంలో మరియా జఖరోవా మాట్లాడుతూ, "ఈ క్లిష్ట పరిస్థితుల్లో అమెరికా సైనిక జోక్యానికి దూరంగా ఉండాలని వాషింగ్టన్ను ప్రత్యేకంగా, గట్టిగా హెచ్చరిస్తున్నాం. ఇది నిజంగా ఊహించని ప్రతికూల పర్యవసానాలతో కూడిన అత్యంత ప్రమాదకరమైన చర్య అవుతుంది" అని తెలిపారు. అంతకుముందు, రష్యా ఉప విదేశాంగ మంత్రి సెర్గీ ర్యాబ్కోవ్ కూడా ఇజ్రాయెల్కు అమెరికా ప్రత్యక్ష సైనిక సహాయం అందించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇటువంటి కల్పిత ప్రత్యామ్నాయాలకు కూడా వాషింగ్టన్ దూరంగా ఉండాలని, లేకపోతే మొత్తం పరిస్థితి అస్థిరపడుతుందని హెచ్చరించారు.ఇరాన్ అణు స్థావరాలపై ఇజ్రాయెల్ దాడుల కారణంగా ప్రపంచం పెను విపత్తుకు అతి సమీపంలో ఉందని జఖరోవా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "అణు కేంద్రాలపై దాడులు జరుగుతున్నాయి" అని ఆమె ఉద్ఘాటిస్తూ, ఐక్యరాజ్యసమితి అణు భద్రతా సంస్థ ఇప్పటికే నిర్దిష్ట నష్టాన్ని గుర్తించిందని తెలిపారు. "యావత్ ప్రపంచ సమాజం ఆందోళన ఎక్కడ? ఫుకుషిమాలో ఏం జరిగిందో వారు గుర్తుచేసుకోవాలి" అంటూ 2011 జపాన్ అణు ప్రమాదాన్ని ప్రస్తావించారు. ఇరాన్లోని బుషెర్ అణు విద్యుత్ కేంద్రంపై ఇజ్రాయెల్ దాడి జరిగితే చెర్నోబిల్ తరహా విపత్తు సంభవించే ప్రమాదం ఉందని రష్యా అణు ఇంధన సంస్థ అధిపతి కూడా హెచ్చరించారు. కాగా, బుషెర్ అణు కేంద్రాన్ని రష్యానే నిర్మించింది.ఇదిలా ఉండగా, ఇరాన్పై దాడుల్లో ఇజ్రాయెల్తో చేరడాన్ని తాను పరిశీలిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ప్రకటించడం ఉద్రిక్తతలను మరింత పెంచింది. మరోవైపు, రష్యా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లు ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య సంఘర్షణను తక్షణమే ఆపివేయాలని, టెహ్రాన్ అణు సమస్యకు దౌత్య, రాజకీయ పరిష్కారం కనుగొనాలని పిలుపునిచ్చాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, యూఏఈ అధినేత మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్తో ఫోన్లో సంభాషించారు. గత వారం పుతిన్ ఇరు దేశాల నేతలకు ఫోన్ చేసి మధ్యవర్తిత్వం వహిస్తానని ప్రతిపాదించగా, ఆ ప్రతిపాదనను ట్రంప్ తిరస్కరించారు. "ముందు రష్యాలో మీ సమస్యలు పరిష్కరించుకోండి" అంటూ పుతిన్కు ట్రంప్ చురకలంటించడం గమనార్హం.

## బ్రిటన్లో భారతీయ సంస్థల హవా

**న్యూఢిల్లీ** భారత్, బ్రిటన్ మధ్య ఆర్థిక భాగస్వామ్యం మరింత బలపడుతోందని చెప్పడానికి నిదర్శనంగా, బ్రిటన్లో పనిచేస్తున్న భారతీయ యాజమాన్యంలోని కంపెనీల సంఖ్య గణనీయంగా పెరిగింది. గురువారం విడుదలైన ఒక నివేదిక ప్రకారం 2024లో 971గా ఉన్న ఈ సంస్థల సంఖ్య, 2025 నాటికి 23 శాతానికి పైగా వృద్ధితో 1,197కు చేరింది. 2017లో గ్రాంట్ థోర్న్టన్ సంస్థ కచ్చితమైన సంఖ్యలను ట్రాక్ చేయడం ప్రారంభించినప్పటి నుంచి ఇదే అత్యధిక పెరుగుదల కావడం విశేషం. ఈ భారతీయ కంపెనీలు యూకేలో సంపాదించిన మొత్తం ఆదాయం కూడా 2024లోని 68.09 బిలియన్ పౌండ్ల నుంచి 72.14 బిలియన్ పౌండ్లకు పెరిగింది. ఈ వ్యాపార సంస్థలు యూకే వ్యాప్తంగా 1,26,720 మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. గత ఏడాది కాలంలోనే 8,000కు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాయి."ఈ కంపెనీలలో మహిళా డైరెక్టర్ల నిష్పత్తి కూడా 2024లో 21 శాతం ఉండగా, అది 24 శాతానికి పెరిగింది. ఈ ఏడాది అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న కంపెనీల జాబితాలో 74 సంస్థలు 10 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఆదాయ వృద్ధిని నమోదు చేశాయి" అని నివేదిక ప్రస్తావించింది. గ్రాంట్ థోర్న్టన్ భాగస్వామి, సౌత్ ఏషియా బిజినెస్ గ్రూప్ హెడ్ అనుజ్ చండే మాట్లాడుతూ "ఈ ఏడాది 'ఇండియా మీట్స్ బ్రిటన్ ట్రాకర్' నివేదికలోని అంశాలు ఈ రెండు గొప్ప దేశాల మధ్య ఉన్న లోతైన, చారిత్రక సంబంధానికి నిదర్శనం. భారతీయ కంపెనీలు వృద్ధి చెందడానికి యూకేను ఒక కీలక పెట్టుబడి కేంద్రంగా భారత్ చూస్తోందని స్పష్టమవుతోంది" అని తెలిపారు.

కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సహకారంతో రూపొందిన ఈ నివేదిక, ఇండియా గ్లోబల్ ఫోరం (ఐజీఎఫ్) చేరికతో మరింత బలోపేతమైంది. ఐజీఎఫ్ తన దీర్ఘకాల అనుభవం, నైపుణ్యం, భారత్-యూకే కారిడార్లో ఉన్న పలుకుబడితో ఈ నివేదికకు మరింత విలువ చేకూర్చింది. లండన్లోని క్వీన్ ఎలిజబెత్-%××% సెంటర్లో ఐజీఎఫ్ లండన్ ఫ్లాగ్షిప్ కార్యక్రమంలో భాగంగా జరిగిన ప్రత్యేక ప్రారంభ సెషన్లో యూకే వాణిజ్య, వ్యాపార శాఖ మంత్రి జోనాథన్ రేనాల్డ్స్, కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ ఈ నివేదికను అధికారికంగా విడుదల చేశారు. "విప్రో ఐటీ సర్వీసెస్ యూకే సొసైటాస్ 448 శాతం ఆదాయ వృద్ధితో వృద్ధి ర్యాంకింగ్స్లో అగ్రస్థానంలో నిలిచింది. కొత్తగా ప్రవేశించిన కార్పొరేట్ ఐటీ మేనేజ్మెంట్ సంస్థ జోహో కార్పొరేషన్ లిమిటెడ్ 197 శాతం వృద్ధితో తర్వాతి స్థానంలో ఉంది" అని నివేదిక పేర్కొంది.

కంపెనీల ప్రధాన కార్యాలయాల పరంగా చూస్తే, లండన్ మొదటి చాయిస్గా కొనసాగుతోంది. మొత్తం కంపెనీలలో 47 శాతం లండన్లోనే ఉన్నాయి. ఆ తర్వాత సౌత్ ఆఫ్ ఇంగ్లాండ్ (24.3 శాతం) ఉంది. రంగాల వారీగా చూస్తే, టెక్నాలజీ, మీడియా, టెలికమ్యూనికేషన్స్ (టీఎంటీ) రంగం 31 శాతం ట్రాకర్ కంపెనీలతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. అలాగే ఫార్మాస్యూటికల్స్, రసాయనాల రంగం 22 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. లండన్ గ్లోబల్ ఫైనాన్స్ హబ్లో భారతీయ బ్యాంకులు, ఆర్థిక సంస్థల వ్యూహాత్మక విస్తరణ కారణంగా ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగం కూడా ట్రాకర్ కంపెనీలలో 9.5 శాతానికి పెరిగింది. ఇటీవలి సంవత్సరాలలో ఇదే అత్యధిక వృద్ధిని నమోదు చేసిందని నివేదిక పేర్కొంది.?

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన

న్యూఢిల్లీ అహ్మదాబాద్లో ఇటీవల జరిగిన ఘోర ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతోందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. జూన్ 12న సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్ కు బయలుదేరిన బోయింగ్ విమానం టేకాఫ్ అయిన క్షణాల వ్యవధిలోనే మేఘనీ నగర్లోని సివిల్ హాస్పిటల్ క్యాంపస్పై కుప్పకూలింది. ఈ దురదృష్టకర ఘటనలో పెద్ద సంఖ్యలో మరణాలు సంభవించిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంపై ఎయిర్క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) నేతృత్వంలో సమగ్ర విచారణ జరుగుతోందని పౌర విమానయాన శాఖ తెలిపింది. యూఎన్ ఐసీఏఓ (అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ) నిబంధనలకు అనుగుణంగా ఈ దర్యాప్తు సాగుతోంది. ఇందులో అమెరికా, యూకే దేశాలకు చెందిన నిపుణులతో పాటు బోయింగ్, జనరల్ ఎలక్ట్రిక్, ఎయిర్ ఇండియా ప్రతినిధులు, భారతీయ నియంత్రణ సంస్థల అధికారులు పాలుపంచుకుంటున్నారు.విమానంలో ఇంజన్ వైఫల్యం, ఫ్లాప్లు, లాండింగ్ గియర్ సమస్యలు, ఎలక్ట్రానిక్ లోపాలు, ఇంధన కాలుష్యం వంటి అనేక అంశాలపై దర్యాప్తు బృందం దృష్టి సారించింది. ఘటనా స్థలంలో లభ్యమైన విమాన శకలాలు, సీసీటీవీ ఫుటేజీ, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు, పైలట్ల శిక్షణ రికార్డులు, విమానం బరువు, ఇంజన్ థరస్ట్, ఏసీఏఆర్ఎస్ (ఎయిర్క్రాఫ్ట్ కమ్యూనికేషన్స్ అడ్రసింగ్ అండ్ రిపోర్టింగ్ సిస్టమ్) డేటాను క్షుణ్ణంగా విశ్లేషిస్తున్నారు. ఐసీఏఓ మార్గదర్శకాల ప్రకారం, ప్రాథమిక నివేదికను 30 రోజుల్లోగా, పూర్తిస్థాయి నివేదికను 12 నెలల్లోగా సమర్పించాల్సి ఉంటుంది.

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శుక్రవారం 20, జూన్ 2025
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

## కుకునూరుపల్లి మండల బీజేపీ కమిటీ నియామకం



**గజ్వేల్ / కుకునూరుపల్లి :** బీజేపీ రాష్ట్ర శాఖ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ల ఆదేశాల మేరకు కుక్కునూరు పల్లి మండల కమిటీనీ నియమించినట్లు కుకునూర్ పల్లి మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాలని నియమ నిబంధనలు పాటించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లలో మండలంలోని మెజార్టీ స్థానాల్లో గెలిచే విధంగా ప్రతి కార్యకర్త ప్రతిపదాధికారి క్రమశిక్షణతో పనిచేయాలని అన్నారు. కుకునూరుపల్లి మండల బీజేపీ ఉపాధ్యక్షులుగా దాసరి స్వామి, మందరాజు, గట్టు అనిల్, సున్నం అశోక్, ప్రధాన కార్యదర్శులుగా బోనాల రాజు ,రెడ్డమైన నాగరాజు, సెక్రటరీలుగా గుర్రాల స్వామి దొంతి సత్తయ్య, బట్టు ప్రేమ్ చందర్ రెడ్డి, రాగం రమేష్ యాదవ్, ట్రెజరీగా మలిపెద్ది రమేష్ లతో పాటు 30 మంది కమిటీ సభ్యుల తో కూడిన కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు.



# కేంద్ర నిధులతోనే గ్రామాల అభివృద్ధి

**- సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్**

**తూప్రాన్, జూన్ 19, (ప్రజాస్వరం) :** కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ అన్నారు. గురువారం ఆయన తూప్రాన్ లోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా వికసిత్ సంకల్ప సభలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో చేపడుతున్న సిసి రోడ్లు ప్రకృతి వనాలు స్మశానవాటికలు ఉపాధి హామీ వంటి పనులు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో తూప్రా మండల బీజేపీ అధ్యక్షులు పిట్ల పోచయ్య, మనోహరాబాద్ మండల బీజేపీ అధ్యక్షులు బక్క వెంకటేష్, నర్సోజి గారు, సీతామాలక్ష్మి, విట్టల్, కమ్మరి నరేందర్ చారి, పురం మహేష్, సాయిబాబ, మహేష్, సిద్ధి రాములు,, మురళి తూప్రాన్ ఉమ్మడి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటడం అలవర్చుకోవాలి

**మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు రాధా మల్లేష్ గౌడ్**



**నర్సాపూర్ ( ప్రజా స్వరం) :** పర్యావరణ డా"శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ జన్మదినం, రాజ్యాంగ హత్యా దివాస్ అభియన్ కార్యక్రమంలో భాగంగా జూన్ 23 నుంచి జులై 6 తేదీ వరకు మొక్కలు నాటే కార్యక్రమాలు ఉన్నాయని పార్టీ ఆదేశాల మేరకు మెదక్ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణ అటవీక్షేత్రాధికారి కార్యాలయంలో (రేంజ్ ఆఫీసర్) ఫారెస్ట్ ఆఫీసర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వనాన్ని పెంచి కాపాడుకునే అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్ సీనియర్ నాయకులు పెద్ద రమేష్ గౌడ్ , నారాయణ రెడ్డి ,జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు గుండం శంకర్ , ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ , జిల్లా కార్యవర్గ సభ్యులు బాదె బాలరాజు నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు నీరుడి చంద్రయ్య , నర్సాపూర్ మండల్ బీజేపీ పార్టీ అధ్యక్షులు నీలి నాగేష్ , నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు సంఘసాని రాజు, రామ్ రెడ్డి , బీజేవైఎం నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ , ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు కృష్ణ , శక్తి కేంద్ర ఇన్చార్జ్ మహేందర్ , బూత్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ , క్రాంతి , ఈశ్వర్ , చరణ్ బీజేపీ నాయకులు నగేష్ గౌడ్ , శేఖర్ , బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయ డంక మోగిస్తుంది

**మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు రాధా మల్లేష్ గౌడ్**



**నర్సాపూర్ (ప్రజాస్వరం) :** రానున్న కాలంలో బీజేపీకి ప్రజల నుంచి మరింత సంపూర్ణ మద్దతు లభిస్తుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయ డంక మోగిస్తుందని మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అన్నారు. నర్సాపూర్ పట్టణంలో ని 9, 10,11,12 వార్డులలోని శక్తి కేంద్రంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ రామ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ని ప్రజలకు వివరించాలని ఇచ్చిన హామీలను అమలుపరిచే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు చంద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘసాని రాజు, మరియు ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు పెద్ద రమేష్ గౌడ్ గారు,నారాయణ రెడ్డి,జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు గుండం శంకర్ గారు ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ , జిల్లా కార్యవర్గ సభ్యులు బాదె బాలరాజు నర్సాపూర్ మండల్ బీజేపీ పార్టీ అధ్యక్షులు నీలి నాగేష్ గారు,బీజేవైఎం నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ , ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు కృష్ణ , శక్తి కేంద్ర ఇన్చార్జ్ మహేందర్ , బూత్ అధ్యక్షులు దుర్గాప్రసాద్,క్రాంతి , ఈశ్వర్, చరణ్ బీజేపీ నాయకులు నగేష్ గౌడ్, శేఖర్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





**మేడ్చల్ ( ప్రజాస్వరం) :** ఏఐసీసీ మాజీ అధ్యక్షులు,లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మేడ్చల్ లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లకు తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ త్రిసభ్య కమిటీ సభ్యులు రెడ్డంగారి నవీన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ దేశంలో అలుముకున్న చీకట్లను చీల్చుకుంటూ ఉదయిస్తున్న సూర్యుడు,ఈ దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ,ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ప్రజా నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. దేశంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన ప్రజానాయకుడు,భావి భారత ప్రధాని,ఇందిరమ్మ ఆశయసారథి,రాజీవ్ గాంధీ కలల వారధి,యువతరానికి మార్గదర్శి రాహుల్ అని అన్నారు. దేశాన్ని ప్రగతిశీల భవిష్యత్తు వైపు నడిపించగలిగే నాయకుడు రాహుల్ గాంధీ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. భారత్ జోడో యాత్ర ద్వారా దేశంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల సమస్యలను తెలుసుకుని,కులం - మతం అంటూ దేశాన్ని విభజించి పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఎండగడుతు,దేశ ఐక్యత కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సుమారు నాలుగువేల కిలోమీటర్ల పాదయాత్ర చేసిన ఘనత రాహుల్ గాంధీ దని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపెరిండెంట్ గురు భార్గవ్,తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ త్రిసభ్య కమిటీ సభ్యులు రెడ్డంగారి నవీన్ రెడ్డి,మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారామణ,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్ (చింటు),మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మద్రి నర్సింహ్మా రెడ్డి,చీర్ల రమేష్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనకాల నాగభూషణం (బుషి),రామన్నగారి సంతోష్ గౌడ్,వరదా రెడ్డి, కనకాల శివ కుమార్ (బిపిటి రాజు),మేకల రాజశేఖర్ రెడ్డి,దుబ్బ రామస్వామి ముదిరాజ్,మురళీ గౌడ్,వేముల రంజిత్ రెడ్డి,మహమ్మద్ ఆరీఫ్,పత్తి శంకర్,మిర్యాల నాగేష్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది,మేడ్చల్ మున్సిపాలిటీ ఉమ్మడి మేడ్చల్ మండల ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగంగా పురోగతి

**- ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి..**
**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్....**





**మెదక్ జూన్ 19 (ప్రజా స్వరం)** పేదవారి ఇంటి నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన ఈ పథకం జిల్లాలో క్షేత్రస్థాయిలో పనులు వేగంగా పురోగతిలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం టేక్మాల్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థలాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదవారి ఇంటి నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన ఈ పథకం జిల్లాలో క్షేత్రస్థాయిలో పనులు వేగంగా పురోగతిలో ఉన్నాయని, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ ఉన్నారని, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చుటకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉంటూ పనులు నిర్వహిస్తున్నారన్నారు. గ్రామ పంచాయతీలలో సంబంధిత అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ పనులలో వేగంగా చేపట్టుటకు చైతన్య పరచాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కోసం ప్రభుత్వం సూచించిన ప్రకారం ఇసుక తదితర సౌకర్యాలను నిబంధనల మేరకు కల్పించుటకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. ప్రత్యేక అధికారులు సంబంధిత పంచాయతీ కార్యదర్శులు వార్డు అధికారులు హౌసింగ్ రెవెన్యూ పంచాయతీరాజ్ సిబ్బందితో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యాలను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయుటకు కృషి చేయాలని కోరారు.

# పదకొండేళ్ల బిజెపి పాలన స్వర్ణయుగం

**- 2047 కల్లా వికసిత్ భారత్..**

**- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..**



**జగిత్యాల/పెగడపెల్లి :** పదకొండేళ్ల బిజెపి పాలనలో ప్రజా సంక్షేమం,అభివృద్ధి శరవేగంగా దూసుకుపోతున్నాయని నరేంద్రమోదీ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా, సురక్షితంగా ఉన్నారని అందుకే నరేంద్రమోదీ పదకొండేళ్ల పరిపాలన కాలం స్వర్ణయుగం లాంటిదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ పేర్కొన్నారు.గురువారం పెగడపెల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2047కల్లా వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగానే పదకొండేళ్లలో తెలంగాణాకు కేంద్రం నుండి పదకొండు లక్షల కోట్ల నిధులు మంజూరు అయ్యాయని అందులో భాగంగానే ఉపాధి హామీ పథకానికి 32,414 కోట్లు వ్యవసాయ రంగ అభివృద్ధికి 1,345 కోట్లు పన్నుల్లో వాటాకు గాను 1,96,420 కోట్లు, సర్వ శిక్ష అభియాన్ కింద 8,114 కోట్లు అంగన్వాడీలకు 9,172 కోట్లు గిరిజన విశ్వవిద్యాలయానికి 980 కోట్లు కంపా పథకానికి 4,018 కోట్లు పెన్షన్ల కోసం 2,078 కోట్లు 14వ ఆర్థిక సంఘం ద్వారా 8,760 కోట్లు, 15వ ఆర్థిక సంఘం ద్వారా 10,882 కోట్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 9,597 కోట్లు స్మార్ట్ సిటీస్ కింద 500 కోట్లు అమృత్ పథకం కింద 3,856 కోట్లు ఎన్టీపీసీకి 10,997 కోట్లు విద్యుత్ రంగ బలోపేతానికి 7,086 కోట్లు, సాగునీటి కోసం 2,436 కోట్లు, జాతీయ రహదారులకు 1,58,000 కోట్లు, రైల్వేల అభివృద్ధికి 34,992 కోట్లు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనకు 2,672 కోట్లు, జలజీవన్ మిషన్ కింద 1,582 కోట్లు, కిసాన్ సమ్మాన్ నిధికి 10,086 కోట్లు, కనీస మద్దతుధర, ధాన్యం సేకరణకి 1,86,640 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం 46,000 కోట్లు రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్దరణ కొరకు 6,500 కోట్లు, వరంగల్, ఆదిలాబాద్ మెడికల్ కాలేజీలకు 240 కోట్లు, ఆయుష్మాన్ భారత్ కోసం 902 కోట్లు, జాతీయ ఆరోగ్య మిషన్ కింద 6,968 కోట్లు, కరోనా వ్యాక్సిన్ కోసం 1,800 కోట్లు, స్వచ్ఛభారత్ అభియాన్ కింద 4,418 కోట్లు, ప్రధానమంత్రి గరీబు కళ్యాణ్ అన్న యోజన కింద 1,425 కోట్లు, రీజినల్ రింగ్ రోడ్డుకు 20,000 కోట్లు, ముద్ర యోజన పథకానికి 80 వేల కోట్లు, ప్రదానమంత్రి స్వనిదికి 840 కోట్లు ఇలా పదకొండు లక్షల కోట్ల నిధులు తెలంగాణాకు మంజూరు చేస్తే కేంద్రం నుండి నిధులేమి రావడం లేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి పదే పదే వెళు_న్నారని బిఆర్ఎస్ నాయకులు వ్యంగ్యంగా మాట్లాడినప్పుడు ఇది ఫెడరల్ ప్రభుత్వం అని కేంద్రంతో సఖ్యతగా ఉండడం వల్లే గడిచిన ఏడాదిన్నర కాలంలో లక్ష యాభై వేల కోట్లు నిధులు తెలంగాణా అభివృద్ధికి తేగలిగామని కాంగ్రెస్ ఎంపీలు చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు.తెలంగాణా నుండి పన్నుల రూపంలో కేంద్రానికి వెళ్తున్న నిధులు గురించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి తెలంగాణా బడ్జెట్ లో డెబ్బై శాతానికి పైగా నిధులు ఒక్క హైదరాబాద్ మహానగరం నుండి మాత్రమే వస్తుందని అలాంటప్పుడు వెనుకబడ్డ ఆదిలాబాద్,ఆసిఫాబాద్ జిల్లాలకు నిధుల కేటాయింపు చేయకూడదా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కట్టడానికే సరిపోతుందని కెసిఆర్ చేసిన అప్పులను దాచిపెట్టిండని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయకముందు ఒక భాద్యతయుతమైన ఎంపీగా పీసీసీ అధ్యక్షుడిగా ఉండి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలియదనడం సిగ్గుచేటన్నారు.అరవై ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ దేశవ్యాప్తంగా 74 విమానాశ్రాయాలు నిర్మిస్తే బిజెపి ప్రభుత్వం 2014 నుండి 2024 వరకు 152, కాంగ్రెస్ హయాంలో 7 ఎయిమ్స్ ఉంటే బిజెపి పదకొండేళ్లలో వాటిని 22 కు పెంచిందని కాంగ్రెస్ హయాంలో జాతీయ రహదారులు 91,287 ఉంటే వాటిని 1,78,603 కు పెంచిందని రైల్వే మార్గం 22,048 ఉంటే 55,198 కిలోమీటర్ల మేర నిర్మించిందని, విద్యుత్ సౌకర్యం దేశవ్యాప్తంగా 40 శాతం ఉంటే ఇప్పుడు 95 శాతం కి పెరిగిందని పదకొండవ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ 4వ స్థానంలోకి వచ్చిందని దానిని 3వ స్థానంలోకి తీసుకురావడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య ఉపాధ్యక్షులు కోట మల్లేశం సీనియర్ నాయకులు తడగొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గండి వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న ఎంపి అవినాష్ రెడ్డి

**కడప** చక్రాయపేట మండలంలోని గండి వీరాంజనేయ స్వామి వారిని కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పునః నిర్మాణ పనులను వైసీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. జగన్ ప్రభుత్వంలో ఆలయ పునః నిర్మాణ పనులు 95 శాతం పూర్తి చేశామని ఎంపీ తెలిపారు.5 శాతం పనులను కూటమి ప్రభుత్వం పూర్తి చేయలేకపోతున్నారని మండిపడ్డారు. గండి ఆలయంపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందో అర్థం కావడం లేదన్నారు.

## వాకథాన్‌లో పాల్గొన్న పలువురు మంత్రులు

**విశాఖపట్నం** దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష మేరకు ఈ నెల 21న విశాఖ వేదికగా నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలో ప్రజలంతా స్వచ్ఛదంగా భాగస్వామ్యం కావాలని, సాగరతీరంలో సరికొత్త రికార్డు సృష్టించేందుకు సహకరించాలని రాష్ట్ర మంత్రులు డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, సత్యకుమార్ యాదవ్, సవిత పిలుపునిచ్చారు. ఆయుష్ శాఖ, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఏయూ కన్వెన్షన్ హాలు నుంచి విశ్వప్రియ ఫంక్షన్ హాలు వరకు నిర్వహించిన వాక్ థాన్ ర్యాలీలో మంత్రులు పాల్గొన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. 2 కోట్ల మందికి రిజిస్ట్రేషన్ చేయించాలని లక్షించగా అతి కొద్దికాలంలోనే లక్ష్యాన్ని చేరుకున్నామని, యోగా ప్రజలకు అతి చేరువైందని చెప్పడానికి ఇదే నిదర్శమన్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం బాగుంటుందని, ప్రతి రోజూ ఒక గంట యోగా చేయాలని సత్యకుమార్ యాదవ్ సూచించారు.యోగా వేడుకల సన్నాహాలు, విస్తృత ప్రచారంలో భాగంగా ఆయుష్ శాఖ, యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన వాక్ థాన్ ఉత్సాహంగా సాగింది. ఏయూ కన్వెన్షన్ హాలు నుంచి విశ్వప్రియ ఫంక్షన్ హాలు వరకు సాగిన వాక్ థాన్ లో మంత్రులు, రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, యోగా అసోషియేషన్ ప్రతినిధులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం వారంతా విశ్వప్రియ ఫంక్షన్ హాలు ముందు భాగంలో ఉన్న యోగాంధ్ర వేదికలో యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో భాగంగా మంత్రులు, అధికారుల చేతుల మీదుగా యోగా అభ్యసకులకు టీషర్టులు పంపిణీ చేశారు.

## వాడరేవులో యోగా అవగాహనా కార్యక్రమాలు

**బాపట్ల** బాపట్ల, చీరాల మండలం, చీరాల వాడరేవు రోడ్ లోని జిల్లాస్థాయి యోగ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి, చీరాల శాసనసభ్యులు ఎం.మాలకొండయ్య,అధికారులు .. యోగపై కలిగే ప్రయోజనాలను వివరించారు.ఈ సందర్భంగా సామూహిక యోగా ఆసనాలు ఆకట్టుకున్నాయి.

## ఆటవీ అధికారులపై తిరగబడ్డ రైతులు

**ఆసిఫాబాద్** కొమురం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో అటవీశాఖ అధికారులు దౌర్జన్యం చేసారంటూ రైతులు తిరగబడ్డారు. ఈ నేపథ్యంలో కాగజ్ నగర్ మండలం అంకుశపూర్ గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. వ్యవసాయ పనులు చేసుకుంటున్న శంకర్ అనే రైతుకు చెందిన ట్రాక్టర్లను అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. రిజర్వు ఫారెస్టులో వ్యవసాయ పనులు చేయడంపై అటవీ శాఖ అధికారుల అభ్యంతరం వ్యక్తం చేసారు. రైతు శంకర్ కు మద్దతుగా వచ్చిన గ్రామస్తులకు, అటవీశాఖ అధికారులకు మధ్య వాగ్వాదం జరిగింది. తన భూమికి సంబంధించి రెవెన్యూ పట్టా ఉన్నప్పటికీ అటవీశాఖ అధికారులు అడ్డుకోవడం పై రైతు శంకర్ ఆగ్రహం వ్యక్తం చేసాడు. మేము 60 ఏండ్ల నుండి భూమి సాగు చేస్తున్నామని.. మాకు రైతు బంధు కూడా పడుతుందని అప్పుడు మమ్మల్ని ఎవరు ఆడుకోలేదని ఇప్పుడు ఎందుకు ఇలా చేస్తున్నారని రైతుల ఆవేదన

## రాజకీయ ముసుగులోవున్న నేరస్థుడు

**విశాఖపట్నం** వైసీపీ అధినేత జగన్.. ఈ సంవత్సరం కాలంలో చంపడం, పరామర్శ చేయడమే అజెండాగా పెట్టుకున్నారని ఏపీ హోంమంత్రి అనిత వ్యాఖ్యానించారు. పల్నాడు జిల్లాలో జగన్ పర్యటనపై ఆమె విశాఖలో స్పందించారు. నేరస్తుడు రాజకీయ ముసుగులో ఉంటే ఎలా ఉంటుందో కళ్లారా చూస్తున్నామన్నారు. గతేడాది జూన్‌లో నాగమల్లేశ్వరరావు చనిపోతే ఇప్పుడు వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శిస్తున్నారని విమర్శించారు. బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకొని ఆయన ఆత్మహత్య చేసుకుంటే ఆ నేరం పోలీసులపై వేశారని ఆక్షేపించారు.

## ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పై చర్యలు తీసుకోవాలి

కర్నూలు జిల్లా ఆదోనిలో ఈనెల 16వ తేదీన అధికారికంగా జరిగిన కార్యక్రమంలో ఎస్సీ సర్పంచి చంద్రశేఖర్ ని వేదికపైకి పిలవకుండా అవమానించడం అనాగరికమని దళితులపైన చిన్న చూపు చూడడం అంటే రాజ్యాంగ ధిక్కరణమే అని వెంటనే ఆదోని ఎమ్మెల్యే పార్థసారథిపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణనాయకులు ఏసురేంద్ర,వీరన్న, జి నాగేశ్వరావు, లు డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత 11 సంవత్సరాల పాలనలో దళితులపైన వివక్ష చూపుతూనే ఉందని దళితులు అభివృద్ధి కాకుండా చూస్తుందని దళితులు ఎక్కడైనా అభివృద్ధి చెందుతు ఉన్నారంటే వారిపైన కక్షగట్టి వివక్ష చూపి ప్రజల మధ్య న హేళన చేస్తూ మరింత దిగజారుస్తుందని ఇందుకు తార్కానమే సర్పంచ్ ని వేదికపైకి పిలవాలని మొదట ప్రతిపాదించిన ఎమ్మెల్యే పార్థసారథి తర్వాత అతను ఎస్సీ అని తెలియగానే ఆగిపోవడం దుర్మార్గమని కుల వివక్ష ఒక ప్రజా ప్రతినిధి ఇంత నిస్సిగ్గుగా పాటించడం రాజ్యాంగ వ్యతిరేకమే కాకుండా అనాగరికం కూడా అని ఇలాంటివారికి పదవిలో కొనసాగే అర్హత లేదని అన్నారు. ఇలాంటి వివక్ష ఘటన లు పునరావృతం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, దళితులపైన ఏ విధమైన చిత్తశుద్ధి ఉందో నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**- లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శాంబాబు**



**పత్తికొండ/తుగ్గలి:** నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శ్యాంబాబు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం రోజున పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 28 మంది లబ్ధిదారులకు గాను 24 లక్షల 19వేల రూపాయల విలువ గల చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఈ శ్యాంబాబు మాట్లాడుతూ ప్రజలకు తెలుగుదేశం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు. పత్తికొండ నియోజకవర్గం నందు ఏడాది పాలనలో 98 లక్షల 50 వేల రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం లబ్ధిదారుల అందజేసినట్లు ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి పేద ప్రజల కుటుంబంలో పెద్ద కొడుకుల నిలుస్తూ వారికి ఆర్థికంగా భరోసానిస్తున్నాడని ఆయన తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నైపుణ్యతతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతూ, ప్రజలకు సంక్షేమ పాలనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిస్తున్నాడని ఆయన తెలియజేశారు.ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ప్రభుత్వం ఒక్కొక్కటి నెరవేరుస్తుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట రాముడు,రాతన మనోహర్ చౌదరి, తుగ్గలి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిల్ సెల్ ఎనీమియాపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

**- జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్**



**జగిత్యాల :** సికిల్ సెల్ ఎనిమియా వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహనా పొందాలని ఆదిశగా మన ప్రయత్నాలు సాగాలని జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి డా. ఎన్. శ్రీనివాస్ కోరారు. గురువారం ప్రపంచ సికిల్ సెల్ ఎనీమియా నివారణ దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల గవర్నమెంట్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా జన్యుపరమైన వ్యాధి అని దీనిపైన ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ముందస్తు పరీక్షల ద్వారా గుర్తినీచి చికిత్స చేయడం అత్యవసరం అని ఆయన తెలిపారు. మామూలుగా ఎర్ర రక్త కణాల జీవితకాలం 100 నుంచి 120 రోజులని కానీ సికిల్ సెల్ ఎనీమియా బాధితులలో ఎర్ర రక్త కణాల ఆకారము కొడవలి లాగా వంపు తిరిగి ఉంటుంది అవి చిన్న రక్తనాళాల గుండా ప్రవహించినప్పుడు ఒత్తిడికి తట్టుకోలేక 10 నుంచి 20 రోజులలో కణాలు చనిపోతాయని తెలిపారు. అందువలన పేషెంట్లకు వారి కుటుంబ సభ్యులకి సంబంధించిన లేదా సేమ్ బ్లడ్ గ్రూప్ కు సంబంధించిన రక్త కణాలను డైరెక్ట్ గా ఎక్కించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుధీర్, డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాహుల్

**- జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**- క్యాంపు ఆఫీస్ లో ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు**



**జగిత్యాల:** మన ప్రియతమ నేత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, దేశ భవిష్యత్ నాయకులు, లోక్ సభ ఫ్లోర్ లీడర్ రాహుల్ గాంధీయే నని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. గురువారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ భారత దేశ భవిష్యత్ ఆశా జ్యోతి రాహుల్ గాంధీ అని కొనియాడారు. త్యాగాల కుటుంబం నుండి వచ్చిన నాయకుడు ప్రధాన మంత్రి పదవి చేపట్టే అవకాశం వచ్చినా దేశం కోసం పార్టీ కోసం పనిచేస్తున్నారన్నారు.ఎస్సారెస్పి ప్రాజెక్ట్ పునాది వేసింది రాహుల్ గాంధీ గారి తాత జవహర్ లాల్ నెహ్రూనన్నారు. దేశంలో ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదన్నారు. ప్రతిపక్ష నాయకుడుగా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ ప్రజల పక్షాన ఎల్లప్పుడు నిలబడి వున్నాడని ఉన్నారు. జగిత్యాల నియోజకవర్గ ప్రజల పక్షాన వారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువల జ్యోతి లక్ష్మణ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రతి రైతుకు రైతు బంధు

**షాద్ నగర్** కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల కలలో ఆనందాలు కనిపిస్తున్నాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నిజమైన ప్రతి రైతుకి రైతుబంధు అందుతుంది. గుట్టలకు, వెంచర్లకు మా ప్రభుత్వంలో రైతుబంధు ఉండదు. తప్పు చేసిన వారిని మా ప్రభుత్వం శిక్షిస్తుంది. తప్పు చేస్తే ఎంతటి నాయకుడికైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు. మా ప్రభుత్వం భూ సమస్యలకు పరిష్కారం చూపుతుందని అన్నారు.

## మల్కాజిగిరి ప్రజల సమస్యలను తీర్చే ప్రయత్నం చేసాను

**సికింద్రాబాద్** ఈటల రాజేందర్ గురువారం మీడియాతో మాట్లాడారు. 11 ఏళ్ల అభివృద్ధిపై దేశవ్యాప్తంగా ఎగ్జిబిషన్లు, సమావేశాలు జరుగుతున్నాయి. మల్కాజ్గిరి దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గం. 38.4 లక్షల ఓట్లు ఉన్నాయి. బీజేపీనీ 4 లక్షల మెజారిటీతో గెలిపించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో పోలైన ఓట్లలో 65 % ఓట్లు వేసి గెలిపించారు. ప్రజలు విశ్వాసాన్ని, నమ్మకాన్ని నా మీద ఉంచారు నాకు ఉన్న అనుభవం పరిచయాలతో.. వారి నోట్లో నాలుకలాగా ఉన్నంతలో వారి ప్రేమను పొందే ప్రయత్నం చేశాను.. ఉన్నంతలో వారి సమస్యలను తీర్చే ప్రయత్నం చేశానని అన్నారు. 11 సంవత్సరాల మోడీ పాలన సంవత్సర కాలంగా నేను ప్రజల్లో గడిపిన కాలాన్ని ఎగ్జిబిషన్ రూపంలో చెప్పబోతున్నాము. ఉద్యమకాలంలో అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ గా, తొలి ఆర్థిక మంత్రిగా, కష్ట కాలంలో కరోనా మంత్రిగా పని చేసిన నామీద అపారమైన నమ్మకం ప్రజలకు ఉంది. అనేక ఉద్యమాలు చేసిన వాన్ని కాబట్టి మల్కాజిగిరిలో కూడా ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయడంలో నావంతుపాత్ర పోషించానని అన్నారు.

## ఆయిల్ బాల్స్ తో దోమల నివారణ

**- సానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి**




**జగిత్యాల టౌన్ :** వర్షాకాలం దృష్ట్యా మురికి గుంతల్లో, నీటి నిలువ ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్న దృష్ట్యా మున్సిపల్ పక్షాన దోమల నివారణకు చర్యలు చేపట్టామని జగిత్యాల మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ గంగిలి మహేశ్వర్ రెడ్డి చెప్పారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగాగురువారం మున్సిపల్ పరిధిలోని 4,8,10,13,30 వార్డుల్లో డ్రైనేజి లు శుభ్రం చేసి,చెత్త, చేదారం తొలగించడమే కాకుండా ఇళ్లల్లో నీటి నిలువలు ఉండకుండదని ప్రజలకు సూచించారు.నీటి నిలువ ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెందకుండా మున్సిపల్ సిబ్బంది ఆయిల్ బాల్స్ వేసి మందు పిచికారీ చేశారనీ మహేశ్వర్ రెడ్డి తెలిపారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి, వెంకటరమణ,శ్రీకాంత్ జవాన్లు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

**- ఎంపీడీవో విశ్వమోహన్**

**తుగ్గలి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 21 శనివారం రోజున ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొన్నాలని తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు.ఈ సందర్భంగా గురువారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తుగ్గలి మండలంలో ఎంపిక చేసిన కేంద్రాలలో ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని గల అన్ని గ్రామాల యందు గ్రామ సర్పంచ్,వార్డు మెంబర్ల అధ్యక్షతన యోగా ట్రైనర్ల ఆధ్వర్యంలో 6:45 యోగా కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎంపీడీవో తెలియజేశారు.కావున అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ ఉద్యోగులు,పుర ప్రముఖులు,పౌరులు,విద్యార్థులు తదితరులు పాల్గొని యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు.

%Edited, Printed, Published and Owned by PURAM MAHESHWAR Printed at HARI HARA ART PRINTERS,H.No.6-185,Toopran,Dist.Medak, Telangana-502336. and Published at H.No. 4-50/18,Kallakal, Vill-Kallakal,(PO). Kadlakal,(M) Manoharabad, Dist.Medak-Telangana -502336. Editor: PURAM MAHESHWAR. RNI. No:TELTEL/2006/17154. Cell:800860999